## విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న జెడ్పీడిప్యూటీ సీఈవో గోపాల్‌నాయక్

- జెడ్పీ డిప్యూటీ సీఈవో గోపాల్‌నాయక్

అచ్చంపేట రూరల్, ఆగస్టు 24 : మైనార్టీ గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలని నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ డిప్యూటీ సీఈవో గోపాల్‌నాయక్ స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తరగతి గదులను సందర్శించి వారితో మాట్లాడారు. సీజనల్ వ్యాధులైన టైఫాయిడ్, మలేరియా, డెంగీ రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. గురుకుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షకు హాజరై మాట్లాడుతూ..2024 స్థానికసంస్థల ఎన్నికలఓటరు లిస్టును రూపొందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్‌గౌడ్, ఎంపీవో ఇంజమూరి వెంకటేశ్వర్లు , ఉపాధి హామీ ఏపీవో పర్వతాలు, ఈసీ భాస్కర్, టీఏ, ఎఫ్ఏ, పంచాయతీ కార్యదర్శులు, ఇతరసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసలు అవ్వొద్దు

కొండనాగులలో మత్తుపదార్థాలపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

- అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు

బల్మూరు, ఆగస్టు 24 : గ్రామాల్లో యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని కొండనాగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో విద్యార్థులకు యాంటీడ్రగ్స్, యాంటీర్యాగింగ్ అనే అంశంపై విద్యార్థులకు పోలీస్‌సిబ్బందిచే నిర్వహించారు. యువకులు ఎక్కువగా సెల్‌ద్వారా సైబర్‌మోసాలకు గురవుతున్నారన్నారు. విద్యార్థిదశలో చదువుపైశ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో సీఐ రవీందర్, ఎస్సై గురుస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

**సైబర్‌మోసాలపై అవగాహన ఉండాలి**

అమ్రాబాద్, ఆగస్టు 24 : సైబర్‌నేరాలపై ప్రతివిద్యార్థి అవగాహన కలిగి ఉండాలని అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. శనివారం పదర మండలంలోని రాయలగండి కస్తూర్బా గురుకుల పాఠశాలలో సైబర్‌నేరాలపై అవగాహన సదస్సును ఆయన హాజరయ్యారు. అంతకుముందు పదరలో స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి విధినిర్వహణలో సిబ్బంది ప్రతిఒక్కరూ బాధ్యతతో ఉండాలన్నారు. అనంతరం కేజీబీవీలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సైబర్‌నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌పై వాహనదారులకు అవగాహన

వాహనదారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ట్రాఫిక్ ఎస్సై కల్యాణ్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 24 : ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని నాగర్‌కర్నూల్ ట్రాఫిక్ ఎస్సై కల్యాణ్ సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోకుండా రోడ్లపైకి వాహనాలను నడుపుకొంటూ వస్తూ ఏదో ఒక ప్రమాదానికి గురవుతున్నారని, అలాంటి వారు తప్పనిసరిగా నిబంధనలు తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్‌కూడలిలో మద్యంతాగి వాహనాలు నడిపిన, నెంబర్‌ప్లేట్, హెల్మెట్ లేని వారితో ప్రతిజ్ఞ చేయించారు. మద్యంతాగి వాహనాలు నడిపిన వారు అవగాహన సదస్సులో పాల్గొన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడపరాదని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై గోవర్ధన్, ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లేట్లెట్లు దానం చేయడానికి ముందుకు రావాలి

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ దశరథం

నాగర్‌కర్నూల్, ఆగస్టు 24 : యువత ప్లేట్లెట్లు దానం చేసేందుకు ముందుకొచ్చి డెంగీ రోగాలతో బాధపడుతున్న వారి ప్రాణాలను కాపాడాలని జిల్లా జనరల్ దవాఖాన ఆర్ఎంవో దశరథం పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రం సమీపంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ప్లేట్లెట్స్‌దానంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దశరథంతోపాటు రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. యువత ముందుకొచ్చి ప్లేట్లెట్స్ దానం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కుమార్, మేర, రమేశ్, కోదండరాం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**
★జడ్చర్ల టౌన్‌లో @ DTCP, RERA అప్రూవ్డ్ వెంచర్‌లో వెంటనే ఇళ్ళు కట్టుకోవడానికి అనువైన ప్లాట్స్, సీసీ రోడ్స్, బ్యాంక్ లోన్‌తో కలవు. 6309977999
NT- 40

**KIDNY STONES**
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

**FARM PLOTS SALE**
★బాలానగర్ జడ్చర్ల బెంగళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి॥ 7780483434.
NT-332573

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# గంజాయి దొరికితే జైలుకే..

- ఎస్పీ గైక్వాడ్ హెచ్చరిక
- డ్రగ్స్‌పై కదంతొక్కిన విద్యార్థిలోకం

డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న ఎస్పీ గైక్వాడ్

కొల్లాపూర్, ఆగస్టు 24 : గంజాయి,డ్రగ్స్ స్పెషల్‌డ్రైవ్‌లో దొరికితే జైలుకు పంపుతామని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ హెచ్చరించారు. శనివారం రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కొల్లాపూర్ పట్టణంలో విద్యార్థిలోకం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా కదం తొక్కింది. కొల్లాపూర్ పట్టణం లో గంజాయి మత్తులకు వ్యతిరేరంగా నినాదాలు చేస్తూ ఆర్డీవో కార్యాలయం నుంచి ఎన్టీఆర్ కార్యాలయం వరకు విద్యార్థి, యువత భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎస్పీ గైక్వాడ్, రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ పాల్గొన్నారు. ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, యువతను ఉద్దేశించి ఎస్పీ గైక్వాడ్ వైభవ్ మాట్లాడుతూ గతంలో ఇలాంటి అవగాహన ర్యాలీలు నిర్వహించిన పరిస్థితి మారలేదన్నారు. మత్తులో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్, గంజాయిపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని దొరికితే వదిలే వారిని ప్రసక్తేలేదని హెచ్చరించారు. ప్రభుత్వం దీనిపై కఠినంగా వ్యవహరిస్తున్నదని తల్లిదండ్రులు కూడా తమపిల్లల మానసిక స్థితిని గమనిస్తూ ఉండాలన్నారు. అనంతరం మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ మాట్లాడుతూ మంచిని తీసుకొని చెడును వదిలివేయాలన్నారు. కొల్లాపూర్ ప్రాంతంలో ఇలాంటి మహమ్మారిని దరి చేరనివ్వకుండా జాగ్రత్త వహించాలన్నారు. డీఎస్పీ శ్రీనివాస్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ గాయత్రి మాట్లాడారు. కార్యక్రమంలో కొల్లాపూర్ సీఐ మహేష్, ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి, కొల్లాపూర్, కోడేరు, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి ఎస్సైలు, వృషికేశ్, గోకారి, రామన్‌గౌడ్, సతీశ్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై విద్యార్థుల నాటక ప్రదర్శన

## నిబంధనల మేరకే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

- పీహెచ్‌సీని సందర్శించిన కలెక్టర్ సంతోశ్
- డాక్టర్, వైద్యసిబ్బంది గైర్హాజరు
- షోకాజ్ నోటీసులు జారీ

పీహెచ్‌సీని సందర్శించి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

తాడూరు, ఆగస్టు 24 : ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సంతోశ్ అధికారులకు సూచించారు. శనివారం తాడూరు మండల కేంద్రం శివారులో గల 401,646 సర్వే నెంబర్లలో బంగిరాల సునీత, ఈరోల్ల పకీరయ్య, ఈరోల్ల బాలప్ప, ఈరోల్ల వీరయ్య, వినకులయ్యల యజమానులు తన ప్లాట్ రెగ్యులరైజేషన్ కోసం ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తును ఆ స్థలం వద్ద ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు యజమానుల ప్లాట్‌కు సంబంధించిన పత్రాల వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందని, కొలతలను కలెక్టర్ పరిశీలించాలని సూచించారు. అన్ని పత్రాలు సవ్యంగా ఉన్న వాటిని ముందుగా ఆమోదం కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. పత్రా లు సరిగాలేని వాటిని పెండింగ్‌లో ఉంచాలని సూచించా రు. రెగ్యులరైజేషన్‌కోసం యాప్‌లో ఉన్న ఎంపికలను ఒక్కొక్కటిగా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ విషయంలో రెవెన్యూ, నీటి పారుదల శాఖాధికారుల నివేదికలను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మూడు శాఖల అధికారులు సమన్వయంతో ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తుకు పరిష్కా రం చూపాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిలిపి వే యాలని తెలిపారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయా న్ని కలెక్టర్ సందర్శించి ధరణి సమస్యల వివరాలను అడి గి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న 33ధరణి ఫిర్యాదులను పరిష్కరించాలని తాసీల్దార్ ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్యకేంద్రానికి డాక్టర్ రెండు రోజుల నుంచి హాజరు కాలేదని తెలియగా.. కలెక్టర్ వెంటనే డీఎంహెచ్‌వోకు ఫోన్‌ద్వారా షోకాజ్ నోటీసు జా రీ చేయాలని ఆదేశించారు. విధులకు హాజరుకాని వైద్యసిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. కలెక్టర్ వెంట డీపీవో రామ్మోహన్‌రావు, తాసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో జ్యోతి, ఎంపీవో బ్రహ్మచారి, కార్యదర్శి ఉన్నారు.

## సాయినగర్‌లో దొంగల బీభత్సం

- మూడు తులాల బంగారు, రూ.20వేలు చోరీ

అచ్చంపేట టౌన్, ఆగస్టు 24 : పట్టణంలో సాయినగర్‌కాలనీలో మంత్రాల లింగమయ్య ఇంట్లో శుక్రవారం దొంగలు పడ్డారు. ఇళ్లు తాళం వేసి ఊరికి వెళ్లగా.. బీరువాలో ఉన్న రూ.20 వేలకుపైగా నగదుతోపాటు మూడు తులాల బంగారం దొంగిలించారు. సాయంత్రం ఇంటికొచ్చి తెరిచిఉన్న తలుపు, బీరువాలను చూసి ఇంట్లో దొంగలు పడినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు శుక్రవారం రాత్రి ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. శనివారం కేసునమోదు చేసున్నట్లు పోలీసులు తెలిపారు.

### ఇద్దరు వ్యక్తులకు రిమాండ్

లింగాల, ఆగస్టు 24 : వ్యవసాయ పొలం చుట్టూ విద్యుత్ తీగ సవరించినందుకు ఇద్దరు వ్యక్తులకు రిమాండ్‌కు తరలించిన ఘటన శనివారం చోటు చేసుకున్నది. ఫారెస్టుబీట్ అధికారి ఖాదర్‌పాషా తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అప్పాయపల్లికి చెందిన బుసనమోని శివరాం, ఆంజనేయులు ఈనెల12న వారి పొలం చుట్టూ ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలకు అడవిపందులు తగిలి మృతిచెందాయి. దీంతో వీరిద్దరిపై కేసు నమోదు చేసి అచ్చంపేట జడ్జి ఎదుట హాజరుపర్చగా, 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. వీరిని కల్వకుర్తి సబ్‌జైలుకు తరలించినట్లు ఖాదర్ తెలిపారు.

### పేకాటరాయళ్ల అరెస్టు

అచ్చంపేట టౌన్, ఆగస్టు 24 : పట్టణంలోని పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లను అరెస్టు చేసిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. అచ్చంపేట ఎస్సై రాములు కథనం మేరకు.. లింగాల మార్గంలోని చెన్నకేశవ ఆలయ సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో ఐదుగురు నిషేధించబడిన మూడు ముక్కలాటను ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు వెంటనే అక్కడకు చేరుకొని పేకముక్కలతోపాటు రూ.12,232 జప్తు చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### చేపలవేటకు వెళ్లి యువకుడు మృతి

నాగర్‌కర్నూల్, ఆగస్టు 24 : చేపలవేటకు వెళ్లి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. తెలకపల్లి మండలం బొప్పల్లి గ్రామానికి చెందిన మహేశ్(25) మృతి చెందినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. ఈనెల 23వ తేదీన గ్రామ శివారులోని తూర్పువాని చెరువుకు చేపలు పట్టేందుకు వెళ్లిన మహేశ్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. తండ్రి రెడమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో బంజారుల తీజ్ వేడుకలు

తీజ్ వేడుకల్లో బంజార మహిళలు

అచ్చంపేట, ఆగస్టు 24 : బంజారులు అచ్చంపేటపట్టణంలో తీజ్‌వేడుకలు వైభవంగా జరుపుకొంటున్నారు. 9రోజులపాటు జరుపుకొనే పండుగలో భాగంగా శనివారం 8వ రోజు వివిధప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఘన్‌గోర్, చడోక్లిధూండ్, బోరాడిజప్‌కేర్ కార్యక్రమా లు నిర్వహించారు. బంజార మహిళలు, అమ్మాయిలు సాంప్రదాయ నృత్యాలతో పాటలుపాడుతూ, ఆటలుఆడుతూ గిరిజన భవనం వద్ద సందడి చేశారు. సాయం త్రం5 గంటలకు ప్రారంభమై రాత్రి11గంటలవరకు కా ర్యక్రమాలు కొనసాగాయి. సేవాలాల్‌మహారాజ్, దండిమేరమ్మ అమ్మవార్లకు పూజలు నిర్వహించిన అనంతరం కార్యక్రమాలు ప్రారంభించారు. తీజ్‌బుట్లకు అమ్మాయిలు ఉదయం, సాయంత్రం నీళ్లుపోసి, ఉయ్యాల ఊగారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ తీజ్‌కు పూజలు నిర్వహించి మహిళలతో కలిసి నృత్యాలు చేశారు. ఆదివారం తీజ్‌బుట్లకు పూజలు, దండిమేరమ్మ అమ్మవారికి పూజలు అనంతరం ఊరేగింపు నిర్వహించనున్నారు. తర్వాత నడింపల్లి చెరువులో తీజ్ బుట్లను నిమజ్జనం చేయనున్నారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, ఇతర ముఖ్యనేతలు పెద్దఎత్తున తరలిరానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజూ అన్నదానం కొనసాగుతున్నదని, శనివారం ఉడిమిళ్లకు చెందిన మల్లికార్జున్ కుమారులు, కుమార్తె కార్యక్రమాన్ని నిర్వహించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న టీచర్లు

పెంట్లవెల్లి, ఆగస్టు 24 : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని, మానసికోల్లాసానికి దోహదపడతాయని నోడల్‌అధికారి కురుమయ్య అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో శనివారం స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థిని, విద్యార్థులకు మండలస్థాయిలో క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. గెలుపొందిన విద్యార్థులను జిల్లా, రాష్ట్రస్థా యి క్రీడా పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో కుమారస్వామి, సత్యనారాయణ, నజీమా, విజయ్, క్రాంతి, కురుమయ్య, ఉన్నారు.

### స్కాలర్‌షిప్‌లకోసం దరఖాస్తులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 24 : జాతీయ స్కాలర్‌షిప్‌ల కోసం దివ్యాంగ విద్యార్థులు సకాలంలో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ కింద దివ్యాంగుల సాధికారత విభాగం ద్వారా జాతీయ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో దివ్యాంగుల ఉన్నత విద్యకు మూడురకాల స్కాలర్‌షిప్‌లు అందిస్తారన్నారు. 9,10 వతరగతి విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్, ఇంటర్ నుంచి పీజీ వరకు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్, గ్రాడ్యుయేషన్/పోస్టు గ్రాడ్యుయేషన్ డిగ్రీ లేదా డిప్లామా కోసం టా ప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ అందిస్తామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులు 2024-25 సంవత్సరానికి ప్రీమెట్రిక్, పోస్టుమెట్రిక్, టాప్‌క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ నూతన లేదా రెన్యువల్ దరఖాస్తులు www.scholorships.gov.in లేదా www.depw d.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులు సమర్పించేందుకు ప్రీ మెట్రిక్స్ స్కాలర్‌షిప్ కోసం ఆగస్టు 31వ తేదీ వరకు, పోస్టుమెట్రిక్, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ కోసం అక్టోబర్ 31 వ తేదీలోగా దరఖాస్తు గడువు ఉందని, వివరాలకోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, సెల్‌నెంబర్ 9182399898కు సంప్రదించాలని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

కల్వకుర్తి, ఆగస్టు 24 : పట్టణంలో శనివారం పోచమ్మ బోనాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామంలో ఊరేగింపులా వెళ్లి అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోతురాజుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

కల్వకుర్తిలో పోతురాజుల విన్యాసాలు

**కొనసాగుతున్న ఉత్సవాలు**

అమ్రాబాద్, ఆగస్టు 24 : మండలకేంద్రంలో గౌడన్నల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెంటక లక్ష్మమ్మతల్లి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం యువకులు, చిన్నారులు ఉట్లుకొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వెంకటలక్ష్మమ్మ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమాన్ని పురవీధుల మీదుగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడసంఘం పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో బోనాలతో వెళ్తున్న మహిళలు

**ఉప్పునుంతలలో..**

ఉప్పునుంతల, ఆగస్టు 24 : మండలంలోని వెల్టూర్‌లో గ్రామస్తులు పోచమ్మబోనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఎత్తుకొని డప్పుచప్పులతో ప్రధానవీధుల గూండా ఊరేగింపుగా బయలుదేరారు. పోచమ్మ ఆలయానికి చేరుకొని బోనాలను నైవేద్యాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు.

వైద్యపరీక్షలు చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్

## ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్

అచ్చంపేట టౌన్, ఆగస్టు 24 : ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించి కాలనీవాసులకు వైద్య సలహాలు, సూచనలు చేశారు. అనంతరం కాలనీల్లో వృథాగా ఉన్న నీరు నిల్వ ఉంచకుండా ఉండేవిధంగా జాగ్రత్తపడాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు. దోమల నియంత్రణకు తగుచర్యలు చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కల్వకుర్తి, ఆగస్టు 24 : మండలంలోని జీడిపల్లి తండా మాజీ సర్పంచ్ మూడావత్ శాంతమ్మ కుటుంబాన్ని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, నాయకులు పరామర్శించారు. మాజీ సర్పంచ్ మూడావత్ శాంతమ్మ శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రూ.5 వేలను బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు జంగయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య, బీఆర్ఎస్ నాయకుడు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

వెల్దండ, ఆగస్టు 24 : మండలంలోని రాచూర్ గ్రామానికి చెందిన వాటర్‌షెడ్ మాజీ చైర్మన్ నాగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శనివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నాయకులు పరామర్శించి రూ.3వేలు ఆర్థికసాయం అందజేశారు. మాజీఎంపీటీసీ సంజీవ్‌కుమార్ రూ.5వేలు, గ్రామ నాయకులు గున్నెళ్ల శ్రీను రూ.5వేలు, పడకంటి వెంకటేశ్ రూ.3వేలు చొప్పున బాధితకుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ గుత్తివెంకటయ్య, మాజీ సర్పంచ్ పర్వతాలు, పూరిరమేశ్, రాధాకిషన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

### కస్తూర్బాను తనిఖీ చేసిన ఎంపీడీవో

ఉప్పునుంతల, ఆగస్టు 24 : మండల కేంద్రమైన ఉప్పునుంతల కస్తూర్బా బాలికల పాఠశాలను శనివారం ఎంపీడీవో మోహన్‌లాల్ తనిఖీ చేశారు. విద్యార్థినులకు వండిన వంటలను పరిశీలించారు. అదేవిధంగా వంట గదిని, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో నారాయణ, ఏపీవో సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### యూనిఫాం తర్వగా సిద్ధం చేయాలి

తిమ్మాజిపేట, ఆగస్టు 24 : మహిళ సంఘాల సభ్యులు విద్యార్థుల యూనిఫామ్స్‌ను త్వరగా సిద్ధం చేయాలని ఎంపీఎం శ్రీహరి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రుద్రమాదేవి విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలో ఐకేపీ కార్యాలయంలో రెండోవిడుత యూనిఫాం కోసం మహిళ సంఘాలకు మెటీరియల్ అందజేశారు. తొలి విడుతలో అనుకున్న మేరకు యూనిఫాం అందించామని, ఈసారి కూడా గడువులోగా అందించాలని కోరారు. కార్యక్రమంలో సీసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి

బిజినేపల్లి, ఆగస్టు 24 : పశుపోషణతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏపీఎం రజిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మహిళాసమాఖ్య కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులకు పశుపోషణ, వాటివల్ల కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు, తండాల్లో మాట్లాడుతూ పశువుల పెంపకం జీవనోపాధిగా మారిందన్నారు. మేలు రకమైన జాతి పశువులతో కుటుంబాలు ఆర్థికాభివృద్